ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.03.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశాలో రెండు రోజుల పర్యటన కోసం ఈ మధ్యాహ్నం భువనేశ్వర్ చేరుకున్నారు.
2. 2030 నాటికి దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించి, దాని ప్రాబల్యాన్ని 90 శాతం తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని - కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.
3. ఉల్లిపాయలపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
4. ఐపీఎల్ టీ20లో భాగంగా విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది.

----------------------

**PREZ-ODISHA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశాలో రెండు రోజుల పర్యటన కోసం ఈ మధ్యాహ్నం భువనేశ్వర్ చేరుకున్నారు. బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి -

రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు. నయాగఢ్ జిల్లాలోని కాంటిలో వద్ద ఉన్న ప్రసిద్ధ శ్రీ నీలమధబ ఆలయాన్ని రాష్ట్రపతి ఈరోజు సందర్శిస్తారు. కాలియాపల్లిలో జరిగే భారతీయ బిశ్వబసు శబర్ సమాజ్ స్థాపన దినోత్సవానికి ముర్ము - ముఖ్య అతిథిగా హాజరవుతారు. రాష్ట్రపతి పర్యటన కోసం ఒడిశాలోని భువనేశ్వర్, నయాగఢ్ జిల్లాలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. భువనేశ్వర్ లోని రాజ్ భవన్‌లో రాత్రి బస చేసి, రేపు ఉదయం ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు.

**NSD**

--------------------

**JITENDRA TB DAY**

2030 నాటికి దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించి, దాని ప్రాబల్యాన్ని 90 శాతం తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని - కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. 2025 ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... జన్యుశాస్త్రం, కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా క్షయ వ్యాధిలో ఔషధ నిరోధకతను పెంచడం లక్ష్యంగా కలిగి ఉన్నట్లు చెప్పారు.

**----------- బైట్ జితేంద్ర సింగ్ -------------**

**NSD**

--------------------

**NADDA TB:**

దేశంలో క్షయ నిర్మూలనకు కృషి చేస్తామని - అందరూ తమ కృత నిశ్చయాన్ని పునః ప్రకటించాలని - కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి - జగత్ ప్రకాష్ నడ్డా పిలుపునిచ్చారు. ఈరోజు క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బలహీన వర్గాలకి చెందిన జనాభా ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచేందుకు కృషి చేయాలని మంత్రి చెప్పారు.  జాతీయ క్షన నిర్మూలన కార్యక్రమం కింద క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 500 రూపాయల నుంచి వెయ్యి రూపాయలకు పెంచినట్లు కూడా నడ్డా తెలిపారు.

**NSD**

--------------------

**LS-FINANCE BILL**

2025 ఆర్థిక బిల్లుపై లోక్ సభ ఈ రోజు  చర్చను చేపట్టింది. కాంగ్రెస్‌కు చెందిన శశి థరూర్ సభలో చర్చను ప్రారంభిస్తూ.. దేశంలో జీఎస్టీ విధానం చాలా సంక్లిష్టంగా ఉందని అన్నారు. చిన్న స్వీట్ షాపులు 18 శాతం జీఎస్టీ చెల్లిస్తున్నాయని, కానీ HSN కోడ్ లేకపోవడం వల్ల, సరైన లాభాలు వారు పొందలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించాలని శశిథరూర్ అన్నారు. బీజేపీకి చెందిన నిషికాంత్ దూబే మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికి భారతదేశం గత పదేళ్లలో విజయవంతంగా ఆర్థిక రంగంలో పురోగమిస్తోందని అన్నారు.

**----------- బైట్  నిషికాంత్ దూబే ----------**

ఆన్‌లైన్ గేమింగ్ అదుపులేని వృద్ధిని అరికట్టడానికి - దానిపై 28 శాతం జీఎస్టీ విధించామని దూబే అన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ యువతకు హాని కలిగిస్తుందని - వారు తమ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును బెట్టింగ్ కోసం ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం జీఎస్టీ రేట్లలో హేతుబద్ధీకరణను తీసుకువచ్చిందని కూడా దూబే అన్నారు.

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**CHOUHAN - ONION EXPORT**

ఉల్లిపాయలపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... ఉల్లిపాయలపై ఎగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల రైతులు కష్టపడి చేసిన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు సుంకం లేకుండా చేరుకోగలవని, దీంతో మరింత లాభదాయకమైన ధరలను పొందవచ్చని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం - రైతు స్నేహపూర్వక ప్రభుత్వమని, రైతులకు లాభదాయకమైన ధరలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని చౌహాన్ అన్నారు.

**బైట్ - శివరాజ్ సింగ్ చౌహాన్**

గత సంవత్సరం సెప్టెంబర్ 13 నుండి ఉల్లిపాయలపై 20 శాతం ఎగుమతి సుంకం అమలులో ఉంది. ఈ సంవత్సరం రబీ ఉత్పత్తి 227 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇది గత సంవత్సరం కంటే 18 శాతం ఎక్కువ అని వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ తెలిపింది.

**NSD**

--------------------

**RS MEETING**

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి నుంచి నగదు స్వాధీనం చేసుకున్న అంశం పైన రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ ఈరోజు సభా నాయకుడు jp నడ్డా ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేతో ప్రత్యేక సమావేశం జరిపారు. రాజ్యసభ సభాధ్యక్షుడి చాంబర్స్ లో ఈ సమావేశం జరిగింది.

**NSD**

--------------------

**ESIC- EMPLOYEE DATA**

ఈ ఏడాది జనవరి నెలలో దాదాపు 18 లక్షల మంది కొత్త ఉద్యోగులు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ ESICలో చేరారని ప్రభుత్వం తెలిపింది. ఈ నెలలో 27 వేల 805 కొత్త సంస్థలను ESI పథకం సామాజిక భద్రతా పరిధిలోకి తీసుకకొచ్చారు. దీనివల్ల ఎక్కువ మంది కార్మికులకు సామాజిక భద్రత

లభిస్తుంది. ఈ నెలలో ఈ పథకంలో చేరిన మొత్తం 18 లక్షల 19 వేల మంది ఉద్యోగులలో 8 లక్షల 67 వేల మంది ఉద్యోగులు - 25 సంవత్సరాల వయస్సు గల వారున్నారని ప్రభుత్వం తెలిపింది. జనవరిలో 3 లక్షల 65 వేల  మంది మహిళా సభ్యులు నమోదయ్యారని, 85 మంది ట్రాన్స్ జెండర్ ఉద్యోగులు కూడా ESI పథకం కింద పేర్లు నమోదు చేసుకున్నారని ప్రభుత్వం తెలిపింది.

**NSD**

--------------------

**DELHI:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ సాయంత్రం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. క్యాబినెట్ విస్తరణ జరగవచ్చునున్న ఊహ గానాల మధ్య ఈ ముగ్గురు నాయకులు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ ను ఈ సాయంత్రం కలుసుకోనున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కూడా వారి వెంట ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగాదికి ముందు మంత్రివర్గ విస్తరణకు ఆమోదం తెలియ చేయవచ్చునని భావిస్తున్నారు.

**DESK**

-------------------------

## IPL CRICKET:

ఐపీఎల్ టీ20లో భాగంగా విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్

స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది. మ్యాచ్ ఈ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఢిల్లీ కాపిటల్స్ విశాఖపట్నంలో ఈ వారంలో రెండు మ్యాచ్ లు ఆడతుంది.

**NSD**

--------------------

**KHELO INDIA**

ఖేలో ఇండియా పారా గేమ్స్ లో ఈరోజు 5వ రోజున వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. న్యూఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈరోజు పవర్ లిఫ్టర్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబరిచారు. 55 కిలో గ్రాముల కేటగరీలో సుమన్ దేవి బంగారు పతకం గెలుచుకోగా 59 కిలో గ్రాముల శ్రేణిలో గుల్ ఫామ్ అహమ్మద్ బంగారు పతకం గెలుచుకున్నారు 61 కిలో గ్రాముల శ్రేణిలో సీమా రాణి 65 కిలో గ్రాముల శ్రేణిలో జోబి మ్యాథ్యూ బంగారు పతకం సాధించారు.

**NSD**

--------------------

**WEATHER**

తెలంగాణలో అక్కడక్కడ రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తెలియచేసింది కొమరం భీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల జగిత్యాల రాజన్న సిరిసిల్ల కరీంనగర్ పెద్దపల్లి వరంగల్ హనుమకొండ జనగామ సిద్దిపేట యాదాద్రి భువనగిరి రంగారెడ్డి

హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి వికారాబాద్ సంగారెడ్డి మెదక్ కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారి నివేదికలో తెలియచేసింది.

**PN**

-----------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం *7* గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**-----------------------**

**GAURAV EP-I**
**24.03.2025**
**ESIC- EMPLOYEE DATA**

The government has said that around 18 lakh new employees have been enrolled under the Employees' State Insurance Scheme (ESIC) in the month of January this year. As per the provisional payroll data of ESIC released today, 27,805 new establishments were brought under the social security ambit of the ESI Scheme during the month, ensuring social security for more workers.

The statement highlights that out of the total 18.19 lakh employees added during the month, 8.67 lakh employees, amounting to around 47.66 percent of the total registrations, belong to the age group of up to 25 years. A gender-wise analysis of the payroll data indicated that the net enrollment of female members has been 3.65 lakh in January, and a total of 85 transgender employees have also registered under the ESI Scheme during the month.

**<><><>AYUSHI/MM/1754 HRS**

**GAURAV EP-I 24.03.2025**

**JITENDRA TB DAY**

Union Minister Dr. Jitendra Singh today announced the completion of genome sequencing of ten thousand isolates of Mycobacterium tuberculosis (TB) in New Delhi. Dr. Singh made this announcement on the occasion of World Tuberculosis Day 2025. The nationwide initiative is aimed at tackling drug resistance in TB by harnessing genomics and Artificial Intelligence. Talking to the media after the announcement, the Minister informed that the government is aiming to address TB by 2030 and reduce its prevalence by 90 percent. He added that the government aimed to make the country TB-free by 2025.

**(BYTE-JITENDRA SINGH https://x.com/ians_india/status/1904109395140911258)**

**BHANU/DIPENDRA/1655 HRS**

**GAURAV::RZ EPP 24.03.2025**

**LS-FINANCE BILL**

The Lok Sabha has taken up the Finance Bill 2025. Initiating the discussion, Shashi Tharoor of Congress said that the GST regime in the country is very complex. He alleged that small sweet shops are paying 18 per cent GST but they are unable to get input credit due to absence of Harmonized System of Nomenclature HSN code. Mr Tharoor said, there should be relief for the common man who is paying tax to the government. He termed this Finance Bill as a classic case of what he called patch work solution. Nishikant Dubey of BJP said, the whole world is facing economic crisis, but India has emerged as a bright spot in the last ten years. Mr. Dubey said, 28 per cent GST has been imposed on online gaming to keep a check on its unrestrained growth. He said online gaming harms youngsters and they are spending their parents' hard-earned money on betting. Mr Dubey said, government has brought rationalization in GST rates. Participating in the discussion Neeraj Maurya of Samajwadi Party said, the government should give more focus to SCs, OBCs and minorities in the budget. He said, without their development, the dream of developed India

cannot be fulfilled.

**<><><><>**

**ANUPAM/ ANAND/ SUPARNA/ 1605 HRS.**

**GAURAV EP-1 24.03.2025**

**CHOUHAN - ONION EXPORT**

Union Agriculture Minister Shivraj Singh Chouhan said that the Central Government has completely abolished the 20 percent export duty on onions. Talking to reporters in New Delhi today, Mr. Chouhan said that the removal of the export duty on onions will enable farmers' hard-earned produce to reach global markets duty-free, securing better and more remunerative prices. He said that the Narendra Modi Government is a farmer-friendly government and that giving remunerative prices to farmers and ensuring fair prices is its priority.

**(Byte - Shivraj Singh Chouhan)**

The export duty of 20 percent had been in place since 13th September last year to ensure domestic availability. According to estimates by the Department of Agriculture and Farmers Welfare, rabi production this year, at 227 lakh metric tonnes, is over 18 percent higher than last year.

**<><>DIPENDRA/1540 HRS**

**TRIPTI:: KAMINI DP-I**
**24.03.2025**

**PREZ-ODISHA VISIT**

President Droupadi Murmu arrived in Bhubaneswar this afternoon on a two-day visit to Odisha. She was given a warm welcome at the Biju Patnaik International Airport by Governor Hari Babu Kambhampati and Chief Minister Mohan Charan Majhi. The President will visit the famous Sri Nilamadhaba Temple at Kantilo of Nayagarh district today and have a darshan of the deity. Sri Nilamadhaba Temple is a very old and famous temple of Lord Vishnu near the bank of Mahanadi. President Murmu is also scheduled to attend as Chief Guest, the Foundation Day of Bharatiya Biswabasu Shabar Samaj at Kaliapalli. Elaborate security arrangements have been made both at Bhubaneswar and Nayagarh district of Odisha for the visit of the President.

The President will return to Bhubaneswar in the evening to make a night halt at the Raj Bhawan. She is scheduled to return to Delhi tomorrow morning.

**<><><>**

**Prakash Dash, Bhubaneswar,**

**MAIL/1357**

**TPCC:** Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and the State Pradesh Congress Committee (TPCC) chief and MLC Mahesh Kumar Goud left for Delhi this evening; Speculations surge about impending cabinet expansion The Chief Minister and others will meet with AICC general secretary K. C. Venugopal tonight. Irrigation Minister UttamKumarReddy also accompanied them . It is believed that the central leadership is keen on giving the go ahead with the proposed cabinet expansion before Ugadi festival. DESK 6

**KHELO INDIA:** On the fifth day of the Khelo India Para Games, athletes showcased exceptional athleticism and determination across various events. At New Delhi's Jawaharlal Nehru Stadium today, power lifters put up tough challenges against their competitors. In the 55kg category, Suman Devi won the gold medal, while Jasmine Michlin secured silver, and Bharti Agarwal took bronze. Whereas Gulfam Ahmed clinched gold Medal, V. Saravanan won silver, and Gaurav secured bronze in the 59kg category. Seema Rani claimed gold Medal, Zainab Khatoon won silver, and M. Nathiya settled for bronze Medal in the 61kg category. In the 65kg category, Joby Mathew secured gold medal, Arvind Makvana won silver, and Gadadhar Sahu took bronze. NSD 10

**NADDA - TB:** Union Minister of Health and Family Welfare, Jagat Prakash Nadda today called for people to reaffirm their commitment for eliminating Tuberculosis (TB) and improving health outcomes for vulnerable populations on the occasion of World Tuberculosis Day. In a social media post, Union Health Minister highlighted the steps taken by government in combating this disease. The

financial support to TB patients' has been increased from 500 rupees per month to 1000 rupees per month under National TB Elimination Programme. NSD

**WEATHER:** Thunderstorm accompanied by lightning and winds are likely to occur at isolated places in Telangana during the next 24 hours, Meteorological Centre said in its daily report today that the affected districts including KomaramBheem Asifabad, Mancherial, Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvangiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy districts of the state. Light to moderate rain or thundershowers are likely to occur at isolated places in Telangana during the next 24 hours. Hailstorm occurred at isolated places in Medak district of Telangana during the last 24 hours. Rain occurred at one or two places in the State during the same period. The highest maximum temperature of 38.8 degrees Celsius was recorded at Adilabad in Telangana yesterday, the report added. Hyderabad experienced a sudden spell of heavy rainfall this afternoon, The downpour mainly affected parts of the city's IT corridor and surrounding areas. The unexpected showers led to minor disruptions in traffic as wet roads caused delays in some areas. PN 15

**RS-MEETING:** Rajya Sabha Chairman Jagdeep Dhankhar today held a meeting with Leader of the House JP Nadda and Leader of Opposition Mallikarjun Kharge on the issue of recovery of cash from the residence of Delhi High Court Justice. The meeting was held in the chamber of the Chairman in the Parliament House. The issue related to cash recovery was raised by Congress leader Jairam Ramesh in the Rajya Sabha last week. Chairman Jagdeep Dhankhar had taken the cognisance of the matter. NSD 6